ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం | 08 జులై, 2026 | పేజీలు :08

## పోలీస్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/రాయపర్తి: వరంగల్ నూతన పోలీస్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎన్ శ్వేతారెడ్డి ఐపిఎస్‌ను కమిషనర్ కార్యాలయంలో మంగళవారం పాలకుర్తి ఎంఎల్‌ఏ మామిడాల యశస్విని రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అదజేసి శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు చేపట్టనున్న చర్యలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## గ్రేటర్ వరంగల్ పారిశుద్ధ్య నిర్వహణకు
# అంతర్జాతీయ ప్రశంసలు

### నగర మలశుద్ధీకరణ పరిశీలించిన ఎడిబిఏ జపాన్ కన్సల్టెంట్
### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్,
### బల్దియా కమిషనర్ వెంకన్నతో సమావేశం

ప్రజాపక్షం/హనుమకొండ : గ్రేటర్ వరంగల్ నగరంలో అమలు చేస్తున్న మల శుద్ధీకరణ, మలవిసర్జన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ విధానాలను ఆసియా అభివృద్ధి బ్యాంకు సంస్థ (ఏడీబీఐ) జపాన్ కన్సల్టెంట్ డాక్టర్ కజుషి హాషిమోటో మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రశంసించారు.ముందుగా ప్రతినిధుల బృందం అమ్మవారిపేటలో ఏర్పాటు చేసిన రోజుకు 15 కిలోలీటర్లు, 150 కిలోలీటర్ల సామర్థ్యం గల మలశుద్ధీకరణ కేంద్రాలను సందర్శించి, అక్కడ అమలవుతున్న శుద్ధీకరణ ప్రక్రియ, నిర్వహణ విధానాలను పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం హనుమకొండ కలెక్టరేట్ లో మలవిసర్జన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థపై ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్, జిడబ్లుఎంసి ప్రత్యేక అధికారి చాహత్ బాజ్ పాయ్, బల్దియా కమిషనర్ టి. వెంకన్నతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, నగరంలో మలవిసర్జన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. సుస్థిర పారిశుద్ధ్య విధానాలను ప్రోత్సహించే క్రమంలో జీడబ్ల్యూఎంసీ, ఆస్కీ సంస్థల సహకారంతో వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.దేశంలోనే తొలిసారిగా అమ్మవారిపేటలో రోజుకు 15 కిలోలీటర్ల సామర్థ్యంతో మలశుద్ధీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, పైరోలసిస్ విధానం ద్వారా మలాన్ని సేంద్రీయ ఎరువుగా మార్చి వ్యవసాయ భూముల్లో వినియోగిస్తున్నామని తెలిపారు. శుద్ధి చేసిన నీటిని రహదారి మధ్య విభజన ప్రాంతాల్లోని మొక్కలకు వినియోగిస్తున్నామని వివరించారు. నగర అవసరాలకు అనుగుణంగా ఇటీవల రోజుకు 150 కిలోలీటర్ల సామర్థ్యం గల ఆధునిక మలశుద్ధీకరణ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.గ్రేటర్ వరంగల్‌లో అమలవుతున్న పారిశుద్ధ్య నిర్వహణ విధానాలు, మలశుద్ధీకరణ సాంకేతికత, వనరుల పునర్వినియోగ విధానం ఆదర్శప్రాయంగా ఉన్నాయని డాక్టర్ కజుషి హషిమోటో ప్రశంసించారు. ఈ తరహా సుస్థిర పారిశుద్ధ్య నమూనాలు ఇతర పట్టణాలకు కూడా మార్గదర్శకంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఈఈలు మహేందర్, స్పందన, ఆస్కీ ప్రతినిధులు డా. స్నేహలత, రాజ్‌మోహన్ రెడ్డి, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంఎస్ అగర్వాల్ పరిశ్రమలో
# ప్రజాభిప్రాయ స్వీకరణ

### ప్రజాభిప్రాయ స్వీకరణలో పోలీసులే అధికం
### నిర్భయంగా అభిప్రాయాలు తెలిపిన యువత
### ప్రాణాలు పోయినా పట్టించుకోరా అంటున్న గ్రామస్తులు



తరువాయి 2లో...

ప్రజాపక్షం/మనోహరాబాద్ : మనోహరాబాద్ మండలంలోని రంగాయిపల్లి, చెట్ల గౌరారం గ్రామాల పరిధిలో ఉన్న ఎంఎస్ అగర్వాల్ పరిశ్రమ ఉత్పత్తి విస్తరణలో భాగంగా మంగళవారం అదనపు కలెక్టర్ నాగేష్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇంజనీర్ మాధురిల ఆధ్వర్యంలో పరిశ్రమ విస్తరణ పై పర్యావరణ ప్రజాభిప్రాయ స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఒకపక్క ప్రజాభిప్రాయ స్వీకరణ అంటూ, మరోపక్క వందలాది మంది పోలీసులతో ప్రజలను భయపెట్టే స్థాయిలో ముందస్తు భద్రత చర్యలు చేపట్టారు. ప్రజలకు మద్దతుగా ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి, రంగాయపల్లి

## గురుకుల పాఠశాల అభివృద్ధికి
# రూ.28 లక్షలు మంజూరు



తరువాయి 2లో....

### ఎమ్మెల్యే,విశ్రాంత
### ఐపిఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు

హనుమకొండ : మడికొండలోని ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినుల భద్రత, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ పలు అభివృద్ధి పనులకు రూ.28 లక్షలు మంజూరు చేసినట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు తెలిపారు. అదేవిధంగా తన ఒక నెల వేతనం నుంచి రూ.2.50 లక్షలను పాఠశాల అభివృద్ధికి విరాళంగా అందజేస్తున్నట్లు ప్రకటించారు.మంగళవారం ఎమ్మెల్యే కే. నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్నతో కలిసి మడికొండ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. ఇటీవల విద్యార్థిని కుక్క కాటుకు గురైన ఘటన నేపథ్యంలో అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, విద్యార్థినుల భద్రతకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, భోజనశాల, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించిన ఎమ్మెల్యే, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతున్నదా అని ఆరా తీశారు.పాఠశాల ప్రహరీ గోడపై రింగ్ చైన్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం ద్వారా కుక్కల ప్రవేశాన్ని అరికట్టాలని సూచించారు. భవనానికి ఆనుకుని ఉన్న

## ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్



ప్రజాపక్షం / దుగ్గొండి : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మంగళవారం దుగ్గొండి మండలంలోని లక్ష్మీపురం, దుగ్గొండి, గోపాలపురం గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటి సర్వే, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, ఓటరు వివరాల నమోదు, ధ్రువీకరణ ప్రక్రియను పరిశీలించి, బీఎల్వోలు నిర్వహిస్తున్న పనితీరుపై ఆరా తీశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, నిష్పాక్షికంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి, ఓటరు జాబితా శుద్ధి ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ, ఇంటింటి సర్వేను సమర్థవంతంగా పూర్తి చేయాలని బీఎల్వోలకు సూచించారు. ఎస్ఐఆర్ పరిశీలనలో వచ్చిన రైతులతో గ్రామ పరిస్థితి, పంటల విస్తీర్ణం, ఏఏ పంటలు వేస్తున్నారు, ప్రస్తుత వాతావరణ పరిస్తితులకు అనుగుణంగా తక్కువ నీటి వినియోగం ద్వారా పండించే పంటల కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, దుగ్గొండి తాసిల్దార్ సమ్మక్క , నర్సంపేట తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి తదితరులు ఉన్నారు.

## సర్వర్ డౌన్‌తో నిలిచిన భూ రిజిస్ట్రేషన్లు

ప్రజాపక్షం/నెక్కొండః రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దారు కార్యాలయాల్లో భూముల క్రయివిక్రయాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ గత పది రోజులుగా సర్వర్ సమస్యల కారణంగా స్తంభించిపోయినట్లు తెలుస్తోంది. దీనితో భూముల కొనుగోలు, విక్రయాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రిజిస్ట్రేషన్ కోసం ముందుగానే తేదీలు నిర్ణయించుకున్న కొనుగోలుదారులు, విక్రేతలు కార్యాలయాల చుట్టు తిరుగుతున్నప్పటికీ, సర్వర్ పనిచేయకపోవడంతో పనులు జరగడం లేదు. దీనితో ప్రజల సమయం, ధనం వృథా కావడంతో పాటు అత్యవసర లావాదేవీలు కూడా నిలిచిపోయాయి. రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి ప్రతి రోజూ భారీ మొత్తంలో స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల రూపంలో ఆదాయం సమకూరుతుంది. అయితే సర్వర్ సమస్య కారణంగా ఈ ఆదాయానికి కూడా గండి పడుతున్నట్లు తెలుస్తోంది. రోజుకు వందల కోట్ల రూపాయల మేర ప్రభుత్వానికి ఆదాయ నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే వాటిని పరిష్కరించేలా ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పాటు చేయడంలో అధికారులు చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి సర్వర్ సమస్యను తక్షణమే పరిష్కరించి, రిజిస్ట్రేషన్ సేవలను యథావిధిగా ప్రారంభించాలని భూయజమానులు, రైతులు, రియలెస్టేట్ వర్గాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

## శివనగర్ ప్రాంతాన్ని ముంపు నుండి కాపాడుతాం

### మాజీ ఎంఎల్‌సి కొండా మురళి



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: వరంగల్ నగరంలోని శివనగర్ ప్రాంతాన్ని ముంపు నుండి కాపాడేందుకు మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో చర్యలు చేపడతామని మాజీ ఎంఎల్‌సి కొండా మురళీధర్ రావు తెలిఆపరు. మంగళవారం ముంపుకు గురయ్యే ప్రాంతంలో మాజీ ఎంఎల్‌సి కొండా మురళీధర్‌రావు పర్యటించారు. ముఖ్యంగా 35వ డివిజన్ మైసయ్యనగర్, ఏసి రెడ్డి నగర్ ప్రాంతాల్లో పర్యటించి స్లమ్ వాటర్ డ్రైయినేజ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌సి కొండా మురళి మాట్లాడుతూ స్థానికంగా అండర్ డ్రైయినేజీ నిర్మాణంతో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి త్వరలోనే రోడ్డు నిర్మాణం పనులను చేపడతామన్నారు. ఖిలా వరంగల్ అగర్తల చెరువు నుండి వచ్చే వర్షపు నీరు, చింతల నుండి వచ్చే వర్షపు నీరు శివనగర్ స్మశాన వాటిక దగ్గర ఉన్న జంక్షన్‌లో కలిసేలా స్లమ్ వాటర్ డ్రైయినేజ్ పని పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌లకు సూచించారు. ముంపు ప్రాంతాలపై మంత్రి కొండా సురేఖ ప్రత్యేక కార్యాచరణను అమలు చేసేందుకు అధికారులను సమాయత్తం చేస్తున్నారని కొండా మురళి తెలిపారు. శివనగర్ వాటర్ ట్యాంక్ నుండి అంబేద్కర్ భవన్ వరకు సిసి రోడ్డు నిర్మించాలని అధికారులకు మాజీ ఎంఎల్‌సి కొండా మురళి ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, వరంగల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్లు సోమిశెట్టి ప్రవీణ్, భోగి సువర్ణ సురేష్, బైరబోయిన దామోదర్, యెలుగం లీలావతి సత్యనారాయణ, టిపిసిసి కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోడం శివకృష్ణ, శ్రీరామ్ రాజేష్, పగడాల సతీష్, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, మహిళలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నాగన్న మరణం విప్లవ సాంస్కృతిక ఉద్యమానికి తీరని లోటు

### సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్



ప్రజాపక్షం/నల్లబెల్లి: అరుణోదయ నాగన్న మరణం విప్లవోద్యమ సాంస్కృతిక ఉద్యమానికి తీరని లోటు అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వరంగల్ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు . మంగళవారం నల్లబెల్లి మండలంలోని మేడిపల్లి గ్రామంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో అరుణోదయ సాంస్కృతిక ఉద్యమ అమరవీరుల స్థూపం వద్ద నాగన్న చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు .ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ అరుణోదయ నాగన్న మరణం విప్లవ సాంస్కృతిక ఉద్యమానికి తీరని లోటని అన్నారు. ఐదు దశాబ్దాల పాటు విప్లవ సాంస్కృతిక ఉద్యమానికి సేవలందించిన నాగన్న, అరుణోదయ సంస్థకు మూలస్తంభంగా నిలిచి దానిని అనేక ప్రాంతాలకు విస్తరించారని చెప్పారు. పీడిత ప్రజల హక్కుల కోసం, అన్యాయానికి వ్యతిరేకంగా పాటలు పాడే అనేక మంది కళాకారులు, రచయితలను తీర్చిదిద్దడంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఎమర్జెన్సీ కాలంలో పీడీఎస్‌యూ విప్లవ విద్యార్థి సంఘ నాయకుడు కామ్రేడ్ శ్రీపాద శ్రీహరి ఎన్‌కౌంటర్ అనంతరం, ఆయన స్ఫూర్తితో రాజారాంలో జన్మించిన నాగన్న పూర్తి కాలం విప్లవ కార్యకర్తగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారని తెలిపారు. మరణించే వరకు విప్లవ రాజకీయాలకు అనుగుణంగా రచనలు చేస్తూ, పాటలతో ప్రజలను చైతన్యవంతం చేస్తూ సాగారని పేర్కొన్నారు.గ్రామాల్లో గొంగడి భుజాన వేసుకొని, డప్పు సంకన పట్టుకొని పాలకుల దుర్మార్గాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యపరిచిన నాగన్న పేరు ఉద్యమ పాటలకు మారుపేరుగా నిలిచిందన్నారు. అరుణోదయ సంస్థ పేరునే తన ఇంటిపేరుగా మార్చుకోవడం ఆయన ఉద్యమ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో అమలవుతున్న ఫాసిస్టు విధానాలను ప్రతిఘటించాల్సిన అవసరం మరింత పెరిగిందని, అలాంటి సమయంలో నాగన్న భౌతికంగా లేకపోవడం సాంస్కృతిక ఉద్యమానికి పెద్ద లోటని పేర్కొన్నారు. అయినప్పటికీ ఆయన రచనలు, పాటలు ప్రజలను నిరంతరం చైతన్యపరుస్తూనే ఉంటాయని, పాలకుల ప్రలోభాలకు లొంగకుండా నికార్సైన సాంస్కృతిక సేనానిగా నిలిచిన నాగన్న జీవితం నుంచి యువత స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు.సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ పిలుపు మేరకు వారం రోజుల పాటు సంతాప దినాలను పాటిస్తున్న నిర్వహించారు.

## బాలల అక్రమ రవాణాను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాపక్షం/ నర్సంపేట : బాలల అక్రమ రవాణాను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఏసిపి పున్నం రవీందర్‌రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని ఏసిపి కార్యాలయంలో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఏంఏం సోషల్ సర్వీస్ సొసైటీ సహకారం తో ముద్రించిన మానవ (బాలల) అక్రమ రవాణా ను అరికడదాం అనే వాల్ పోస్టర్స్, కరపత్రాలును నర్సంపేట ఏసిపి మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంఆ ఆయన మాట్లాడుతూ మానవ(బాలల) అక్రమ రవాణా ఘోరమైన నేరమని, ఈ అక్రమ రవాణాను అరికట్టుటకు సమాజం లోని ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యత గా కృషి చేయాలన్నారు. మానవ అక్రమ రవాణలో మనుషులే వస్తువులుగా అమ్మకం చెంది మోసపోతున్నారని, ముఖ్యంగా మహిళలు, ఆడపిల్లలే ఎక్కువగా అక్రమ రవాణా కు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బెదిరించడం, బలవంతం చేయడం, అధికారం దుర్వినియోగం చేయడం, అసభ్యంగా ప్రవర్తించడం, మోసం చేయడం, అపహరించడం, అక్రమ రవాణాకు ప్రేరేపించడం చట్టప్రకారం నేరమని అక్రమ రవాణాలో పాల్గొనే వ్యక్తులు చట్టప్రకారం జీవిత కాల జైలు శిక్షకు అర్హులు అని గుర్తుంచుకోవాలన్నారు.

## సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం/ నర్సంపేట : సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏబిఎస్ఎఫ్, ఏఐఎఫ్‌డిఎస్‌నాయకులు బొట్ల నరేష్, మార్తా నాగరాజులు డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్డీవో ఉమారాణికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ పరిధిలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బిసి, వసతి గృహాలు, కళాశాల వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు, విద్యార్థులు పడుకునే తరగతి గదులలో మెరుగైన విద్యుత్ సౌకర్యం ఫ్యాన్లు లేకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా కళాశాల వసతి గృహాలకు సొంత భావనాలు లేకపోవడం వలన అద్దె భవన్‌లో ఇరుకు గదుల్లో అరకొర వసతుల్లో విద్యార్థులు కాలం వెలదీసే పరిస్థితి నెలకొందన్నారు.మంచి నీటి సౌకర్యం ఇతర సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు వినయ్, శ్రీకాంత్, ప్రసాద్, వినోద్, రాజేష్, అజయ్, సాగర్ పాల్గొన్నారు.

## ఎంఎస్ అగర్వాల్ పరిశ్రమలో ప్రజాభిప్రాయ స్వీకరణ

(మొదటి పేజీ తరువాయి)



మాజీ సర్పంచ్ క్రరి నాగభూషణం ముదిరాజ్ లాతోపాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి శంకరంపేట్ పోలీస్ స్టేషన్ కూతరలించారు. ప్రజాభిప్రాయ స్వీకరణ కార్యక్రమంలో పరిశ్రమ యాజమాన్యులు పరిశ్రమ విస్తరణ వివరాలను అదనపు కలెక్టర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులకు వివరించారు. అనంతరం గ్రామంలోని యువకులు నిర్భయంగా తమ అభిప్రాయాలు తెలిపారు. పరిశ్రమలో నుండి వస్తున్న కాలుష్యాల వల్ల గాలి, భూగర్భ జలాలు పూర్తిగా విషపూరితంగా మారుతున్నాయన్నారు. గ్రామంలోని ప్రజల ఆరోగ్యాలు క్షీనిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమ నుండి వస్తున్న శబ్దాలకు రాత్రి వేళలో నిద్రించలేకపోతున్నామని అన్నారు. పరిశ్రమ నుండి వస్తున్న కాలుష్యపు నీటి వల్ల వ్యవసాయ పొలాల్లో పంటలు కూడా సరిగా పండడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎమ్మెస్ అగర్వాల్ పరిశ్రమ వల్ల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. తమ ప్రాణాలు పోయినా పట్టించుకోరా అంటూ గ్రామస్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితులలో పరిశ్రమ విస్తరణకు అనుమతి ఇవ్వకూడదని గ్రామస్తులు అదనపు కలెక్టర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులను కోరారు.

## గురుకుల పాఠశాల అభివృద్ధికి రూ.28 లక్షలు మంజూరు

(మొదటి పేజీ తరువాయి)

చెట్ల కొమ్మలను తొలగించడంతో పాటు ఆవరణలో తగినంత విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మరుగుదొడ్లను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయడంతో పాటు కిటికీలకు దోమతెరలు ఏర్పాటు చేయాలని, ఇతర మరమ్మత్తు పనులను కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు.పాఠశాల ఆవరణలోని ముళ్లపొదలను తొలగించి పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చేందుకు మున్సిపల్ శాఖ ద్వారా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మెనూ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు మెరుగైన వసతులు కల్పిస్తోందని పేర్కొన్నారు.పాఠశాలలో లైటింగ్ సదుపాయం, 20 సీలింగ్ ఫ్యాన్ల ఏర్పాటుకు తన ఒక నెల వేతనం నుంచి రూ.2.50 లక్షలు అందజేస్తానని ప్రకటించారు. విద్యార్థినుల భద్రత విషయంలో రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.ఇటీవల జరిగిన కుక్క కాటు ఘటనపై సమాచారం వెంటనే అందించకపోవడంపై కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జ్యోతిపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, విద్యతో పాటు విద్యార్థినుల భద్రత, ఆరోగ్యం, సంక్షేమంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు.గురుకుల విద్యాసంస్థ ప్రాంతీయ సమన్వయ అధికారి అరుణకుమారి, ఈడబ్ల్యూఐడీసీ కార్యనిర్వాహక ఇంజనీర్ నరేందర్ రె డ్డి, సహాయ ఇంజనీర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, బల్దియా ఎస్ ఈ రాజ్ కుమార్, ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, కాజీపేట త హసీల్దార్ రాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంఆర్‌పిఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

ప్రజాపక్షం/నెక్కొండః మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్ పిఎస్) 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని వరంగల్ జిల్లాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు దళితరత్న వడ్డూరి కుమార్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జెండా ఆవిష్కరించి ఉద్యమ స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ టిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి ఈదునూరి యాకయ్య మాదిగ మాట్లాడుతూ 1994 జులై 7న ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో ప్రారంభమైన దండోరా ఉద్యమం మాదిగల ఆత్మగౌరవ ఉద్యమంగా చరిత్రలో నిలిచిందన్నారు. ఈ ఉద్యమం రిజర్వేషన్ల వర్గీకరణ అంశాలన్ని బలంగా ముందుకు తీసుకెళ్ళడమే కాకుండా, అనేక సామాజిక ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలిచిందని పేర్కొన్నారు.

# ఆరుతడి పంటలతోనే రైతులకు మేలు

## మండల వ్యవసాయ అధికారి వేణు

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండలంలో గత సంవత్సరం సీజన్ లో వర్షపాతం కన్నా ఈ సంవత్సరం సీజన్ లో వర్షపాతం తక్కువగా నమోదు అయినందున, రైతులు నీటి ఆధారిత పంటలు కాకుండా, ప్రత్యామ్నాయ పంటలు వేయడం వల్ల పంట వేసి నష్టపోవడం కంటే ఆరుతడి పంటలతోనే ఎక్కువ మేలు జరుగుతోందని మండల వ్యవసాయ అధికారి వేణు అన్నారు. వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలు అయినటువంటి పెసర, మినుము, కందులు వేసుకోవాలని సూచించారు. కందులు వ్యవసాయ శాఖ ద్వారా సబ్సిడీ పై వ్యవసాయ అధికారి కార్యాలయం, కమలాపూర్ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదే విధంగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోకుండా ఉన్నటువంటి రైతులు తప్పనిసరిగా సంబంధిత ఏఈవో దగ్గర నమోదు చేసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలను పొందాలని కోరారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం / వేలేరు:** ర్షాకాలం నేపథ్యంలో వేలేరు మండలంలోని ప్రజలు డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ మరియు ఇతర సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వేలేరు గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి,వేలేరు పిహెచ్‌సి డా, మేఘన అన్నారు.మంగళవారం వేలేరు మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యసిబ్బందితో జరిగిన సమావేశంలో మాట్లాడారు.ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ మనచుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం,దోమలు వృద్ధిచెందకుండా నీటిని నిలువండకుండా చూసుకోవడం కాచిచల్లార్చిన నీటిని తాగడం వంటి ప్రాథమిక జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించేవిధంగా చూడాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ బిల్ల యాదగిరి,ఉపసర్పంచ్ కోడూరి శ్రీకర్,డాక్టర్లు మేఘన,నవీన్‌కుమార్,వైశాలి,హెచ్ఇఒ వెంకటేశ్వర్లు,హెచ్ఎస్ కుమారస్వామి,హెచ్‌వి ప్రభావతి వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేలేరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సెంట్రల్ జోన్ డిసిపి కవిత

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలో శాంతిభద్రతలకు ఆటంకం కలుగకుండా పోలీస్ సిబ్బంది అనునిత్యం గ్రామాలలో పెట్రోలింగ్ చేస్తూ శాంతియుత వాతావరణం నెలకొల్పేవిధంగా చూడాలని వరంగల్ వెస్ట్ జోన్ డిసిపి దార కవిత అన్నారు.మంగళవారం డిసిపి కవిత వేలేరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీచేసి మాట్లాడారు.పోలీస్ స్టేషన్ పనితీరు,భద్రతా ఏర్పాట్లు రికార్డుల నిర్వహణ ప్రజలతో పోలీసులు వ్యవహరిస్తున్న తీరును పరిశీలనతోపాటు,పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్,రిజిస్టర్లు,రికార్డులు,పెండింగ్ కేసుల వివరాలు,సిసిటిఎన్ ఆన్‌లైన్ రికార్డుల కేసుల వివరాలు,రోడ్డుప్రమాదాల వివరాలు,రౌడీషీటర్ల కదిలకలపై నిఘా ఉంచుతూ వారివివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని,రాత్రి వేళల్లో పెట్రోలింగ్ డ్యూటీ వివరాలను క్షణ్ణంగా పరిశీలించి పోలీస్ స్టేషన్‌కు వచ్చేబాధితుల పట్ల పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరించి సమస్యల పట్ల పరిష్కారమార్గాలను చూపించే విధంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలు, సలహాలు చేశారు.

# సమాజ సేవలో టిజీజీఎన్‌పిడిసిఎల్ ఉద్యోగులు

## అనాథ పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, పేద విద్యార్థులలకు ప్రతి నెల ఆర్థిక సహాయం

### 27 అనాథ,వృద్ధ, పేద పిల్లల సంక్షేమ సంస్థలకు నెలకు 20 వేల చొప్పున ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/హనుమకొండ :** సమాజం పట్ల తమ ఉదారతను చాటుకుంటూ తమ వంతు బాధ్యతను కార్యరూపంలో చూపిస్తూ టీజీఎన్‌పీడీసీఎల్ ఉద్యోగులు గొప్ప మానవతా కార్యక్రమాన్ని చేపడుతున్నారు. టీజీఎన్‌పీడీసీఎల్ పరిధిలోని ఉద్యోగులు స్వచ్ఛందంగా అందిస్తున్న విరాళాలతో ఏర్పాటు చేసిన టీజీఎన్‌పీడీసీఎల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనాథ పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, పేద విద్యార్థులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సేవలందిస్తున్న సేవాసంస్థలకు నిరంతర ఆర్థిక సహాయం అందచేస్తున్నారు.ఎంతో సంతోషంగా ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి తమకు చేతనైనంత సహాయం చేయడం, అదికూడా ప్రతి నెల తమ సాలరీ నుండి ఇవ్వడం వారికి అనాథ పిల్లల పట్ల , వృద్ధుల పట్ల, దివ్యాంగులు, పేద విద్యార్థుల పట్ల ఉన్న దాతృత్వ హృదయాలకు నిదర్శనం. టీజీఎన్‌పీడీసీఎల్‌లోని యూనియన్లు, అసోసియేషన్లు ఉద్యోగుల సానుకూల సహకారంతో ఈ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పడిందని , సంస్థలోని ప్రతి ఉద్యోగి నెలకు కనీసం రూ.50 చొప్పున, అంతకంటే ఎక్కువ మొత్తాన్ని స్వచ్ఛందగా విరాళం అందిస్తూన్నారు.ఈ నిధులను సమాజంలోని అవసరమైన వర్గాలకు చేరేలా పారదర్శక విధానంలో వినియోగిస్తూ, ప్రస్తుతం టీజీఎన్‌పీడీసీఎల్ పరిధిలోని 18 సర్కిళ్లలో సేవలందిస్తున్న 27 సేవా సంస్థలకు ప్రతి నెల రూ.20,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారు . ఈ విధంగా ఉద్యోగుల నుంచి ప్రతి నెల సుమారు రూ.5.40లక్షల మేర నిధులు సమకూరుతున్నాయని, ఈ స్వచ్ఛంద సంస్థలు ప్రధానంగా అనాథ పిల్లల సంరక్షణ, వృద్ధాశ్రమాల నిర్వహణ, దివ్యాంగుల సేవ, పేద పిల్లల విద్యా సహాయం, మహిళా సంక్షేమం, మానసిక వికలాంగుల పునరావాసం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు.ఇటు వినియోగదారులకు మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమతొ పాటు, సామజిక సేవలలో సంస్థ తమ వంతు భాధ్యతను నిర్వర్తిస్తున్నారు.టీజీఎన్‌పీడీసీఎల్ ఉద్యోగుల ఈ స్వచ్ఛంద దాతృత్వం సంస్థ సామాజిక బాధ్యతను మరింత పెంచుతుందని, మానవతా విలువలకు అద్దం పట్టేలా ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరి హృదయాలలో సేవ గుణం ప్రతిబింబిస్తుంది.టీజీఎన్‌పీడీసీఎల్ పరిధిలోని హనుమకొండ, జనగామ, భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు, వరంగల్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ సేవాసంస్థలకు ఈ ఆర్థిక సహాయం అందుతోంది.ఉద్యోగుల సహకారంతో సమకూరుతున్న ఈ సహాయం, అనాథ పిల్లల ముఖాల్లో చిరునవ్వులు నింపడంతో పాటు వృద్ధాశ్రమాల్లో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు, పేద పిల్లలకు, దివ్యాంగులకు , అవసరంలో ఉన్న అనేక మందికి కొత్త ఆశను చిగురిస్తుంది. సమాజంలోని బలహీన వర్గాల పట్ల మానవతా దృక్పథంతో ముందుకు సాగుతున్న టీజీఎన్‌పీడీసీఎల్ చారిటబుల్ ట్రస్ట్, భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలను చేపట్టే దిశగా కృషి చేస్తోంది.

# కన్స్యూమర్ల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

**ప్రజాపక్షం/నడికూడ :** నడికూడ మండలంలోని నడికూడ సబ్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో పరకాల టౌన్,రూరల్,శాయంపేట,ఆత్మకూరు,దామెర,సెక్షన్స్ విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టులో టిజిఎన్పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ నాగప్రసాద్,ఫైనాన్స్ మెంబర్ సత్యనారాయణ,ఇండిపెండెంట్ మెంబర్ రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు.మండల కేంద్రంలో సబ్ స్టేషన్ కు లైన్మెన్ ను ఏర్పాటు చేయాలని నడికూడ గ్రామ సర్పంచ్ కుడ్ల మలహాల్ రావు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా వారు స్పందిస్తూ నర్సక్కపల్లి గ్రామంలో ఉన్న సబ్ స్టేషన్ లో సమస్య ఉంది వాటిని పరిష్కరించాలని తెలియజేశారు. ఎస్సీ,ఎస్టీలకు ఇంటి పన్ను,రేషన్ కార్డు,ఆధార్ కార్డుతో అప్లై చేస్తే ఫ్రీగా మీటర్ పెట్టడం జరుగుతుందని విద్యుత్ అధికారి తెలియజేశారు.విద్యుత్ సమస్యలు ఉండవద్దని కన్స్యూమర్ల పట్ల విద్యుత్ సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని విద్యుత్ సిబ్బందికి అధికారులు సూచించారు.రైతులకు విద్యుత్



సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేలా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి రైతులకు అండగా నిలబడ్డారు స్థానిక సర్పంచ్ కుడ్ల మలహలరావు.రైతులు విద్యుత్ అధికార దృష్టికి తీసుకెళ్లగా వారు సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు.విద్యుత్ సిబ్బంది కన్స్యూమర్ల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని రైతులకు అండగా నిలబడాలని విద్యుత్ సిబ్బందికి విద్యుత్ అధికారులు సూచించారు. రైతుల సమస్యలపై అప్పటికప్పుడు పరిష్కారాన్ని విద్యుత్ అధికారులు చొరవ చూపారు.ఉప సర్పంచ్ సంపత్, ఎస్సీఈ స్వామ్యనాయక్,ఏడిఈ దేవేందర్,ఏఈ లక్ష్మణ్,పరకాల,దామెర ఏఈలు,విద్యుత్ సంబంధిత అధికారులు,సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం అవసరం

## వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత, ఐపిఎస్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** పోలీసులు తమ విధుల్లో అత్యుత్తమంగా రాణించాలంటే వృత్తి నైపుణ్యం సొంతం చేసుకోవడం ఎంతో కీలకమని వరంగల్ పోలీస్ కమిషనర్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మూడు రోజుల పాటు జరిగే భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను మంగళవారం పోలీస్ కమిషనర్ మామూనూర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో ప్రారంభించారు.భద్రాద్రి జోనల్ పరిధిలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్,ఖమ్మం పోలీస్ కమీషనరేట్,మహబూబాబాద్ మరియు భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది డ్యూటీ మీట్ లో భాగంగా కంప్యూటర్ పరిజ్ఞానం,ఫోరెన్సిక్ సైన్స్,ఫింగర్ ప్రింట్ లిఫ్టింగ్, ప్యాకింగ్, హ్యాండ్లింగ్,బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్,ఫోటోగ్రఫీ & వీడియో గ్రఫీ వంటి విభాగాల్లో సిబ్బంది తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు.ప్రతి విభాగంలో ప్రతిభ కనబర్చిన వారిని, త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కోసం ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ పోటీలు కూడా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలోనే నిర్వహించబడతాయి.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ డ్యూటీ మీట్‌లు అధికారులకు తమ నైపుణ్యాలను మెరుగుపర్చే అవకాశం కల్పిస్తాయి. నేరాలను త్వరితగతిన ఛేదించేందుకు, సాక్ష్యాలను శాస్త్రీయంగా విశ్లేషించేందుకు, ప్రజలకు న్యాయం అందించేందుకు ఈ వృత్తి శిక్షణ ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీ లు బాలస్వామి, శ్రీనివాస్ తో పాటు జోనల్‌కు చెందిన ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# డిసిసి అధ్యక్షుడిని కలిసిన జీడబ్ల్యూఎంసీ డివిజన్ల నూతన అధ్యక్షుడు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన డివిజన్ అధ్యక్షులు మంగళవారం హనుమకొండలోని రామకృష్ణ కాలనీలో గల డీసీసీ అధ్యక్షులు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఇటీవల నూతనంగా ఎన్నికైన 44వ డివిజన్ అధ్యక్షులు జక్కుల సదానందం, 45వ డివిజన్ అధ్యక్షులు కర్ర హరీష్ రెడ్డి, 64వ డివిజన్ అధ్యక్షులు దువ్వ శ్రీకాంత్ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డివిజన్లలో పార్టీ బలోపేతం, స్థానిక సమస్యల పరిష్కారంపై వారితో చర్చించారు.

# ఊరు బాగు కోసం నిలబడితే పాలకమండలి పై కేసులు పెడతారా



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ బాగు కోసం నిలబడితే ఓర్వలేక కొందరు బెల్ట్ షాపుల నిర్వాహకులు, బ్రాండీ షాపుల నిర్వాహకులతో కలిసి దాన్ని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారు. విచ్చలవిడిగా గ్రామంలో మద్యం విక్రయాలు సాగిస్తూ అనేక అకృత్యాలకు కారణమవుతున్న నేపథ్యంలో గ్రామ మహిళలు మహిళా వార్డు సభ్యుల విజ్ఞప్తి మేరకు బెల్ట్ షాపులో నిషేదిస్తూ కమలాపూర్ గ్రామపంచాయతి పాలకమండలి నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గ్రామపంచాయతి ఏకగ్రీవ తీర్మాణం కూడా చేసింది. దీన్ని దిక్కరించి మద్యం విక్రయాలు సాగిస్తూన్న ఎడ్ల రవిందర్ ను సర్పంచ్, వార్డు సభ్యులు నిలదీశారు. అయితే ఊరు బాగు కోరిన వారిపైనే మద్యం మాఫియా కుట్రలు చేసి ఎదరుగా సర్పంచ్, పాలకమండలి సభ్యులపై తప్పుడు కేసులు నమోదు చేయించింది. ఈ అక్రమాలకు అడ్డుకున్న యువకులపై, ప్రజాప్రతినిధులపై దుష్ప్రచారం చేస్తూ తప్పుడు వార్తలు రాస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పాలకమండలి హెచ్చరించింది. ఎట్టి పరిస్థితుల్లోను బెల్ట్ షాపులను గ్రామంలో నడవనిచ్చేది లేదని, కేసులు ఉపసంహరించుకోకపోతే సర్పంచ్, పాలకమండలి సభ్యుల తరపున మహిళా లోకం కదిలి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు స్పష్టం చేశారు.

# వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రాణి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ వ్యవసాయం మార్కెట్ యార్డులో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవిందర్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ... నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ బలగం ఆశీస్సులతో జన్మదిన వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, జనగాని శివకృష్ణ, ఉరుసు తిరుపతి, చకిలం దయాకర్, మిల్కూరి శ్రీనివాస్, కెత్తే విజయేందర్, ఆకినపల్లి బిక్షపతి, నిగ్గుల లింగయ్య, వంటకాల అనిల్ రెడ్డి, కిన్నర కృష్ణమూర్తి, కార్యదర్శి జన్ను యాకయ్య, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, డాక్టర్ మౌటం కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్ల రమేష్, జిల్లా కార్యదర్శి విష్ణుదాస్ వంశీధర్ రావు, ఆడెపు విజయ, తడక శ్రీకాంత్, పోడేటి బిక్షపతి, చెరిపల్లి రామచంద్రం, కెత్తే రవి, గూడెపు మొగిలయ్య, మొత్తం రమేష్, పెరుమాండ్ల పరశురాములు, పుల్ల శోభన్, ఆన్‌కార్ అశోక్, కంభంపాటి ప్రసాద్, జన్ను వేణు, వైనాల సాంబయ్య, గంధసిరి బిక్షపతి, వంగోజు రజిత, మాట్ల రాజేష్; చందబోయిన సాయి, రామకృష్ణ పాల్గొన్నారు.



## దశదిన కర్మలకు ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/మంగపేట :** తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దణసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పిలుపు మేరకు మంగపేట మండల అధ్యక్షుడు చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండలంలో గంపోని గూడెం గ్రామానికి చెందిన దబ్బకట్ల సమ్మయ్య, భార్య సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించి కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని మనోధైర్యం చెప్పి, దశదినకర్మలకి ఐదు వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, జిల్లా నాయకులు తుడి భగవాన్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు టీవీ, హీదయతుల్లా మాజీ ఎంపీటీసీ మండవ రామకృష్ణ, మంగపేట గ్రామ పార్టీ అధ్యక్షులు హుస్సేన్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎడ్ల నరేష్, గూడూరు రంజిత్ పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను అరికట్టి భూగర్భ జలాలను కాపాడాలి

### పట్టుకున్న లారీలను,జేసిబీలను వెంటనే సీజ్ చేయాలి

### అధికారులు పాలకుల కోసం కాకుండా ప్రజల కోసం పని

**ప్రజాపక్షం/టేకుమట్ల:** ప్రజాపక్షం/టేకుమట్లః మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో మండల వ్యాప్తంగా జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను వెంటనే నిలిపి వేయాలని,అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.అక్రమ రవాణా చేసిన టిప్పర్,జేసిబీని పట్టుకోని అధికారులు పట్టుకోని వదిలేయాడం సమంజసం కాదని వాటిని వెంటనే పట్టుకొని సీజ్ చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవిగౌడ్ అన్నారు.ఇక నుండి మండలంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టి ఈ ప్రాంత ప్రజల అవసరాల కోసం భూ గర్బజలాలను కాపాడాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి,సర్పంచులు మాట్ల శ్రీనివాస్,రమ దేవేందర్,మేకల రాజు,నాయకులు అది రఘు,బందెల నరేష్,మండల యూత్ అధ్యక్షుడు అక్రమ్,పోతనవేని ఐలయ్య,గువ్వాడి లక్ష్మన్,యండి అఫ్జల్,నిమ్మల స్వామి,దొడ్ల కోటి తదితరులు పాల్గోన్నారు.



## చెట్టుపెల్లి సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మండల మహిళా నాయకులు

**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు శానం నిర్మల ఆధ్వర్యంలో మండల మహిళా నాయకులు కలిసి ఘనంగా సన్మానించడం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు శానం నిర్మల మాట్లాడుతూ, ప్రజల కోసం పార్టీ కోసం పనిచేయాలని పార్టీ సిద్ధాంతాలను. కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ను కలుపుకొని పోవాలని మహిళా సమస్యలు పరిష్కారం చేయడానికి ముందు ఉండాలని ప్రజా సమస్యలు పరిష్కారం పార్టీ బలోపేతం కార్యకర్తల గౌరవం ఈ మూడు లక్ష్యాలను ధ్యేయంగా తీసుకొని అందరిని కలుపుకొని ముందుకు సాగాలని మహిళా మండల కమిటీ సహకారం మీ మార్గదర్శకత్వంలో మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయ డానికి మీతో కలిసికట్టుగా పనిచేస్తాము అని తెలుపుతున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్



పాయం అనిత, మండల ఉపాధ్యక్షురాలు మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ చింత చంద్రావతి, మల్లూరు మహిళా గ్రామ పార్టీ అధ్యక్షురాలు కొమ్మ పుష్పావతి, బోర్ నర్సాపురం మహిళా గ్రామ పార్టీ అధ్యక్షురాలు గుమ్ముడాల వెంకటరమణ, బోర్ నర్సాపురం మహిళా గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి గద్దెల కస్తూరి చింతల వాడ లక్ష్మి , రేణుక, తల్లాడి వైష్ణవి, ఆకిరెడ్డి, ప్రీతి గోనె వరలక్ష్మి , గోనె రవణ, గోనె జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంఆర్పిఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లా కేంద్రం లోని సుభాష్ కాలనీలో భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి అనంతరం కేక్ కట్ ఘనంగా ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రేణుకుంట్ల మహేష్ మాదిగ మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ 32 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో విజయాలను సాధించి ఎంతో మందికి ఎన్నో కుల సంఘాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ఏబిసిడి వర్గీకరణ కోసం అసువులు బాసిన మాదిగ అమరవీరులకు జోహార్లు తెలియజేశారు. వర్గీకరణ సాధన జరిగింది. అంటే మాదిగ అమరవీరుల త్యాగం వెలకట్ట లేనిదీ అని అన్నారు. వారు అందించి పెట్టిన త్యాగాలను ప్రతీ ఒక్క మాదిగ వర్గీకరణ ఫలితాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల సతీష్ మాదిగ, జిల్లా కార్యదర్శి బచ్చల చిరంజీవి మాదిగ, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి



శీలపాక హరీష్ మాదిగ, మండల నాయకులు పసుల కుమార్, శీలపాక నరేష్, మంత్రి రాజు, కన్నూరి నరేష్,రేణుకుంట్ల శ్రవణ్ కుమార్,ఒంటెరు ప్రేమ్ కుమార్,ఇస్సాక్, రత్నం కాంతయ్య, అంతడుపుల రమేష్, బచ్చల శ్రీనివాస్ మాదిగ, బండారి మధు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఉత్తమ సహకార సంఘంగా కాటారం పిఏసిఎస్

**ప్రజాపక్షం/కాటారం:** మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం నైతులకు అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా జిల్లాలో ఉత్తమ సహకార సంఘంగా ఎంపికైంది.ఈ సందర్భంగా మంగళవారం మండలకేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సంఘం సీఈఓ సతీష్ ను కాటారం ఏఎంసి చైర్పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.సంఘంలో అందిస్తున్న సేవలకు సంఘం సిబ్బందిని ప్రత్యేకంగా ప్రశంసించారు.అనంతరం ఏఎంసి చైర్పర్సన్ పంతకాని తిరుమల తీర్మాణ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సంఘాలు రైతులకు ఆర్థిక బలాన్ని అందించడంతో పాటు గ్రామీణాభివృద్ధికి కీలకంగా నిలుస్తున్నాయని అన్నారు.రైతులకు తక్కువ వడ్డీపై పంట రుణాలు,నాణ్యమైన విత్తనాలు,ఎరువులు,పురుగుమందులు అందించడం,ప్రభుత్వ వ్యవసాయ,సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో సహకార సంఘాల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు.సహకార సంఘాల ద్వారా రైతులకు సకాలంలో రుణాలు అందడం వల్ల వ్యవసాయ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా



కొనసాగుతున్నాయని ,ప్రభుత్వ సబ్సిడీలు,సంక్షేమ పథకాల ప్రయోజనాలు రైతులకు సులభంగా చేరుతున్నాయని అన్నారు.రైతుల ఆర్థికాభివృద్ధి,వ్యవసాయ రంగ బలోపేతమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసారు.రైతులు సభాకార సంఘాల సేవలు సద్వినియోగం చేసుకుని వ్యవసాయంలో మరింత పురోగతి సాధించాలని పిలుపునిచ్చారు,భూపెల్లి రాజు,జక్కుల ఐలయ్య,ఆత్మకూరి కుమార్ యాదవ్,రైతులు డోంగిరి శేఖర్ గజ్జల కిషోర్,ఆత్మకూరి మహేష్,రైతులు పెద్దలు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**మండలంలోని రాపెల్లికోట ,సూరారం గ్రామాల్లోని ఎరువుల దుకాణాలలో వ్యవసాయ అధికారి శ్రీపాల్ ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సూరారం గ్రామంలోని సాయి ఎరువుల దుకాణం డిసిఎంఎస్,రాపెల్లికోటలోని మరో ఎరువుల దుకాణంలో తనిఖీలు నిర్వహించి బిల్లు బుక్కులు,స్టాక్ రిజిస్టర్లు,లైసెన్సులను పరిశీలించారు.ఇందులో భాగంగా ఎరువుల అమ్మకాల నిర్వహణ,లో లోపాలను గుర్తించి నిబంధనలు ఉల్లంఘించి ఎరువుల అమ్మకాలు, స్టాక్ రిజిస్టర్ల మెంటనెన్స్,రైతులకు బిల్లులు ఇవ్వని కారణంగా సాయి ఫర్టిలైర్స్,డిసిఎంఎస్ గోడౌన్‌లలోని 2,39000 వేలు,రాపెల్లికోటలోని మరో ఎరువుల దుకాణంలోని 1,47000 విలువ చేసే సరుకుల అమ్మకాలను నిలిపివేసి షోకాజ్ నోటీసులు జారీ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల అక్రమ విక్రయాలు,అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఘనంగా ఎంఆర్పిఎస్ ఆవిర్భావదినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం / వేలేరు :** ఎంఆర్పిఎస్ 32వఆవిర్భావదినోత్సవ వేడుకలతో పాటు ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ అవార్డుగ్రహీత మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను వేలేరు మండలంలోని పలుగ్రామాలలో ఘనంగా నిర్వహించగా వేలేరు మండలకేంద్రంలో ఎంఎస్పి మండలఅధ్యక్షుడు కనుకం రాజయ్యఅధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅథిధిగా ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి వేలేరు మండలఇంచార్జ్ బొడ్డు శాంతిసాగర్ హాజరై ఎంఆర్పిఎస్ జెండ ఆవిష్కరణ చేసికేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఎన్నోఏండ్ల నిరీక్షణ మాదిగ జాతి చిరకాల ఆకాంక్ష ఎబిసిడి వర్గీకరణను మాదిగ జాతి రథసారధి మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సాధించిన ఫలాలు ప్రతి మాదిగ బిడ్డ అనుభవించి తీరాలని బొడ్డు శాంతిసాగర్ మాదిగ జాతికి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు బొడ్డు శాంతిసాగర్,కనుకం రాజయ్య,హనుమకొండ మనోజ్‌కుమార్,రామంచ యేసు,అక్కల శంకర్,జోగు మల్లయ్య,మడిదొడ్డి శ్రీకాంత్,కనుకం సాంబరాజు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపెల్లి సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెండా ఎగురవేసారు.అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బెల్లంపెల్లి సురేష్ మాట్లాడుతూ గత 32 సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన ఎమ్మార్పిఎస్ దేశవ్యాప్తంగా విస్తరించి సామాజిక ఉద్యమాలు చేసి వికలాంగులు,వృధ్ధులు,ఆరోగ్యశ్రీ పథకం,రేషన్ పెంపు లాంటి పథకాలను సాధించడంలోకీలక పాత్ర పోషించిందని అన్నారు.అనేక కార్యక్రమాలు చేస్తూ పేదలకు అండగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్,బిఆర్ఎస్ నాయకుడు ఆన్కారి ప్రకాష్,పేట దేవేవందర్,జనసేన పార్టీ నాయకుడు కాల్వ శేఖర్,బిజేపి నాయకుడు ఆకుల శ్రీధర్,బిసి సంక్షేమ శాఖ జాతీయ నాయకుడు శ్రీనివాస్,మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షుడు అమీన్,దళిత సంఘ నాయకులు నల్లబూగ ధర్మయ్య,లింగాల సమ్మయ్య,వేమునూరి జక్కయ్య,వార్డు సభ్యులు నల్లబూగ సమ్మయ్య,గడ్డం స్వామి,చీర్లవంచ చంద్రశేఖర్,నాయకులు సుల్తాన్ సుదాకర్,ఎమ్మార్పిఎస్ పట్టన అధ్యక్షుడు చింతకుంట్ల సదానందం,కొలుగురి శ్రీకాంత్,చింతకుంట్ల సాయి,లింగాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



**టేకుమట్లః** 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.వెలిశాల గ్రామంలో ఎంఆర్పిఎస్ గ్రామ అధ్యక్షుడు బోయిని శ్రీకాంత్, ఎం.ఎస్.ఎఫ్ మండల అధ్యక్షుడు బోయిని కిష్టయ్యలు జెండా అవిష్కరించారు.వారు మాట్లాడుతూ ఎంఆర్పిఎస్ స్థాపన ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని ,సామాజిక న్యాయం సాధన కోసం ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.సమాజంలో అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు సంస్థ నిరంతరం పోరటం కొనసాగిస్థుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డు తిరుపతి,కుమార్,తిరుపతి,సంపత్,రాజీనికుమార్,గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు

## కలెక్టర్ ప్రతీక్ జైన్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. జిల్లాలోని 31 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , 4 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పిహెచ్‌సి యూపిహెచ్‌సి వైద్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ లు పలు అంశాలపై దిశా నిర్దేశం చేసారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు, కల్పించాలని అన్నారు. ఆసుపత్రుల్లో తాగునీటి సౌకర్యం ,పరిశుభ్రమైన మరుగుదొడ్లు, విద్యుత్ వైరింగ్, లైటింగ్,ఫ్యాన్లు ఇతర చిన్న చిన్న మరమ్మతులు చేపట్టేందుకు అవసరమైన అంచనా ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పీహెచ్‌సిని అన్ని విధాలుగా బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ పురోగతిని సమీక్షించిన కలెక్టర్ లక్ష్య సాధనలో వెనుకబడిన ప్రాంతల్లో ప్రత్యేక కార్యాచరణ, చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఒక్కరికి వ్యాక్సినేషన్ అందేలా కృషి చేసి వంద శాతం లక్ష్యాన్ని సాదించాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యు, చికెన్‌గున్యా, టైఫాయిడ్, తదితర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారి డాక్టర్ లలితాదేవి, డిప్యూటీ డిఎంహెచ్‌ఓలు డాక్టర్ శశాంక ,పీహెచ్సీవైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలాలో రైతు మృతి



**ప్రజాపక్షం/వెల్దుర్తి:** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం శేరీల గ్రామానికి చెందిన రైతు శెంకూరి షేకులు (30) పొలం గట్టుపై నుండి పడి బురదలో కూరుకుపోయి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి పొలం దగ్గర ట్రాక్టర్‌లో డిజిల్ అయిపోవడంతో డీజిల్ తీసుకుని పొలానికి వెళుతుండగా ప్రమాదవశాత్తు గట్టుపై నుండి పడి ముఖం భాగం బురదలో కూరుకుపోవడంతో ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తాత్కాలికంగా వేసిన రోడ్డు తీసివేయాలి



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండల పరిధిలో గల అప్పాజీ పల్లి గ్రామ పంచాయతీ ఆమ్లెట్ గ్రామమైన నిలకంటి పల్లి గ్రామ శివారులో చెరువు అలుగు దగ్గర బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా రాకపోకలు నిలిచిపోకుండా తా త్కాలికంగా మట్టి రోడ్డు వేశారు. బ్రిడ్జి ని ర్మాణం పనులు పూర్తై నెలలు గడుస్తున్న మట్టి రోడ్డు తీసి వేయలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు మాట్లాడు తూ వర్షాకాలంలో చెరువు నిండి అలుగు పారితే నీళ్లు పోవడానికి ఇబ్బంది ఉన్న మట్టి రోడ్డుని కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల అలాగే వ దిలేశారని ఇరిగేషన్ అధికారులు చర్యలు తీ సుకోవాలని గ్రామస్తులు కోరా రు.

# ఎంఆర్‌పిఎస్ జెండా ఆవిష్కరణ

**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలం దంతాన్‌పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్‌ను గ్రామగ్రామన బలోపేతం చేస్తామని, అన్ని గ్రామాలలో జెండా ఆవిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కన్నారం దుర్గేష్, మాజీ ఉపసర్పంచ్ నాగేశ్వర్‌రావు, మాజీ ఎమ్మార్పీఎస్ మండల అద్యక్షులు కన్నారం కుమార్, కన్నారం స్వామి, పద్మశాలి సంఘం అధ్యక్షులు నర్సింలు, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి సర్వర్ సమస్య

**ప్రజాపక్షం/రేగోడ్:** భూభారతి సర్వర్ సమస్యతో భూమి రిజిస్ట్రేషన్లు ఇబ్బందిగా మారింది. గత వారం రోజులుగా భూభారతి సర్వర్ సమస్య నెలకొంది తహసిల్దార్ సబ్ రిజిష్టర్ కార్యాలయంలో భూమి రిజిస్ట్రేషన్లు సర్వర్ సమస్యతో నిలిచిపోతున్నాయి రోజు రెండు మూడు రిజిస్ట్రేషన్లు లే అవుతు న్నాయని సర్వర్ సమస్య ఉందని తహసిల్దార్ దత్తారెడ్డి తెలిపారు.

# 'సర్' కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

## తహసీల్దార్ నిర్మల



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** 'సర్' కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని తహసిల్దార్ నిర్మల పేర్కొన్నారు. మంగళవారం జగదేవ్‌పూర్ మండలంలోని తిగుల్ గ్రామంలో జరుగుతున్న సర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్ పత్రాలను ప్రతి ఓటర్‌కు బిఎల్ఒలు అందజేయాలని సూచించారు. ఓటర్లు సకాలంలో పత్రాలను పూర్తి చేసి బిఎల్‌ఒలకు అందజేయాలని తెలిపారు. సమయం తక్కువగా ఉన్నందున సర్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అన్నారు. ఓటర్లు అందించిన ప్రతి పారంను బిఎల్‌ఒలు ఆన్‌లైన్ చేయాలన్నారు. పత్రాలు పూర్తి చేసే క్రమంలో ఎలాంటి అనుమానాలు ఉన్న బిఎల్ఒను సంప్రదించాలన్నారు. సర్ కార్యక్రమానికి గ్రామాలలోని అన్నిరాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని తహసీల్దార్ నిర్మల కోరారు.

# రాయితీపై అధిక సాంద్రత పత్తి విత్తనాలు పంపిణీ



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మిషన్ ఫర్ ప్రొడక్టివిటీ(ఎంసిపి)202627 కార్యక్రమంలో భాగంగా అధిక సాద్రత పత్తి సాగు పద్దతి ద్వారా రైతులకు వంద శాతం సబ్సిడిపై విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి హాజరై రైతులకు పత్తి విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు అధిక సాంద్రత పత్తి సాగు పద్దతిని అవలంభించాలని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన శాస్త్రీయ పద్దతులను పాటిస్తూ నాణ్యమైన విత్తనాలతో సాగు చేపట్టాలని, ఎప్పటికప్పుడు పంటను పరిశీలిస్తూ సమగ్ర యాజమాన్య పద్దతులను అనుసరించాలని రైతులకు సూచించారు.

# ఘనంగా జగ్గారెడ్డి పుట్టిన రోజు వేడుకలు



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** సంగారెడ్డి పట్టణంలో మంగళవారం టీపీసీసీవర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి తన పుట్టిన రోజు వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా జరుపుకున్నారు. తమ అభిమాన నేత జన్మదినం సందర్భంగా అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి కేక్ కట్ చేసి అభివాదం తెలియజేశారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ తనపై అభిమానం తో ఇంత పెద్ద ఎత్తున తరలి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

**జగ్గారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పండ్ల పంపిణీ**

మంగళవారం కొండాపూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు జగ్గారెడ్డి పుట్టిన రోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు పట్లోళ్ల మల్లారెడ్డి ,ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు, సోసైటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపిటీసి నరసింహరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రభుదాస్, వెంకటేశంగౌడ్, నర్సింలు, అనంతరాములు గౌడ్, మాజీ సర్పంచులు, ఎంపిటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయితీపై పత్తి విత్తనాలు



**ప్రజాపక్షం/కొండపాక:** రైతుల ఆదాయం పెంపు, పత్తి దిగుబడుల వృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ పథకం కింద రైతులకు 100 శాతం రాయితీపై పత్తి విత్తనాలను అందజేస్తోంది. అధిక సాంద్రత పత్తి సాగుకు అనుకూలమైన ప్రత్యేక రకాల విత్తనాలను ఈ పథకం ద్వారా పంపిణీ చేస్తున్నట్లు ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి గోవిందరాజు, ఏడిఏ బాబు నాయక్ తెలిపారు. అధిక సాంద్రత పత్తి సాగు విధానంతో పంట కాలం తగ్గడంతో పాటు రెండో పంట సాగుకు అవకాశం ఉంటుందని, దిగుబడి పెరగడంతో పాటు కూలీల ఖర్చు తగ్గి రైతుల ఆదాయం పెరుగుతుందని వివరించారు. కుక్కునూరు పల్లి మండలానికి సరిపడా పత్తి విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేసినట్లు తెలిపారు. ప్రతి రైతుకు ఒక ఎకరానికి ఆరు పత్తి విత్తనాలప్యాకెట్లు ఉచితంగాఅందజేస్తామని, మహిళా రైతులు, ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. మండలంలోని రైతు వేదికలో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, మరియు కంది విత్తనాలు 50 శాతం సబ్సిడీపై పంపిణీ చేయనైనది రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకువచ్చి డిక్లరేషన్‌పై సంతకం చేసి విత్తనాలను పొందాలని సూచించారు. ఏఈఓ శ్రీహరి, సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు, నాయకులు రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శిగా ఇమ్మడి శివలక్ష్మి ఎన్నిక



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** సిద్దిపేట జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధానకార్యదర్శిగా జగదేవ్ పూర్ మండల కేంద్రానికి చెందిన ఇమ్మడి శివలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు ఆంక్షరెడ్డి మంగళవారం శివలక్ష్మి కి నియమాక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. డిసిసి కార్యవర్గంలో తనకు చోటు కల్పించిన సిఎం రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు ప్రత్యేక అభినందనలు తెలుపగా, తన నియమాకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షులు ఆంక్షరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మండల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వచ్ఛ తెలంగాణే లక్ష్యం

## పంచాయతీ కార్యదర్శి కృష్ణ



**ప్రజాపక్షం/వెల్దుర్తి:** స్వచ్ఛ తెలంగాణ లక్ష్యమని వెల్దుర్తి పంచాయతీ కార్యదర్శి కృష్ణ తెలిపారు. మంగళవారం స్వచ్ఛ తెలంగాణపై అవగాహన సదస్సు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలుగు రకాల అనగా తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ చెత్త, ప్రత్యేక జాగ్రత్త చెత్త, డబ్బాలను పాఠశాల లోమీ ఇంట్లో ఈ నాలుగు రకాల డబ్బాలను ఉపయోగించి ఏ చెత్త ను ఆ చెత్త డబ్బాలో వేస్తే ఎటువంటి జబ్బులు రాకుండా ఉంటుందని ఆయన తెలిపారు. తడి, పొడి చెత్తను వేరు చేయడం. సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను తమ బాధ్యతగా భావించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస రావు, వెంకటస్వామి, నర్సింహారెడ్డి, అర్చన, జయసుధ, అమూల్య, రాధికా ప్రియదర్శిని, రాము, చార్లెస్, సునీత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కపాస్ కాంతి పథకంపై రైతులకు అవగాహన



ప్రజాపక్షం/తరిగొప్పుల: మండల కేంద్రంలో రైతు వేదికలో జిల్లా వ్యవసాయాధికారి అంబికాసోని ఎంసీపీ కపాస్ కాంతి పథకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పత్తి సాగులో నాణ్యమైన విత్తనాల వినియోగం, సిఫార్సు చేసిన సాగు విధానాలు, ఎరువుల సమతుల్య వినియోగం, చీడపీడల సమగ్ర యాజమాన్యం, అధిక దిగుబడులు సాధించే పద్ధతులపై రైతులకు వివరించారు. అనంతరం పథకం కింద అర్హులైన రైతులకు పత్తి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి మురళీబాబు, వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

## పవర్‌లూమ్ సొసైటీకి నూతన పాలకవర్గం



ప్రజాపక్షం/కొడకండ్ల: కొడకండ్లలోని శ్రీ శ్రీనివాస పవర్‌లూమ్ వీవర్స్ కో ఆపరేటివ్ ప్రొడక్షన్, సేల్స్ సొసైటీ లిమిటెడ్‌కు చైర్మన్‌గా పసునూరి మధుసూధన్, ఉపాధ్యక్షునిగా పసునూరి నవీన్, కార్యదర్శిగా పసునూరి సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జిల్లా సహాయ రిజిస్ట్రార్ శ్రీరాములు అధికారికంగా ఫలితాలను ప్రకటించారు. అలాగే 9 మంది డైరెక్టర్లు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ పసునూరి మధుసూధన్ మాట్లాడుతూ పవర్‌లూమ్ నేత కార్మికుల సమస్యల పరిష్కారం, మినీ టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు, థ్రిఫ్ట్ ఫండ్ పథకం అమలుకు ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సంఘ పెద్దలు, సభ్యులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటరు జాబితా సవరణపై అవగాహన



ప్రజాపక్షం/కొడకండ్ల: మండలంలోని పాకాల గ్రామంలో ఎమ్మెల్యే యశస్విరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సిరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ సంబంధిత దరఖాస్తు ఫారాలను నింపించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలు



ప్రజాపక్షం /జనగామ : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని మార్కెట్ కమిటి చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ తెలిపారు. జనగామ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సమావేశం మంగళవారం ఛైర్మన్ బనుక శివరాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలు, తీర్మాణాలను శివరాజ్ యాదవ్ వెల్లడించారు. వ్యవసాయ మార్కెట్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరగా పూర్తి చేయాలని, నూతన కార్యాలయాన్ని ప్రారంభించాలని, విద్యాశాఖ విజ్ఞప్తి మేరకు టిజి బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ అమలుకు వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలు ఉపయోగించుకోవడానికి అనుకూలంగా తీర్మాణం చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, రబీ సీజన్‌లో పూర్తి స్థాయిలో వరి ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు, పూర్తి స్థాయిలో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా కల్తీ విత్తనాల్ని అరికట్టడం, మార్కెట్ల అభివృద్ధి, రైతుల సౌలభ్యం కోసం షెడ్ల నిర్మాణం వంటివి చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కొల్లూరి నర్సింహులు, ఇంఛార్జీ కార్యదర్శి శ్రీదేవి, డైరెక్టర్లు ఎండి బాస్మియా, బొట్ల నర్సింగరావు, బానోతు బన్సినాయక్, నీల మోహన్, తోటకూరి రమేష్ యాదవ్, శీలం కొండల్‌రెడ్డి, పర్శ సిద్దేష్, నామాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు



ప్రజాపక్షం/రఘునాథపల్లి : మండలంలో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలపై ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రం లోని సిపిఎం పార్టీ కార్యాలయం లో పొదల నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు పాల్గొని మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ విధానాల ఫలితంగా సంక్షోభం మరింత తీవ్రమవుతోందని, యుద్ధాలు,ఆర్థిక అసమానతలు, ధరల పెరుగుదల కారణంగా సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పెరిగిపోతుందని ఆయన అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మూలంగా పేదరికం,నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు.మరోవైపు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ,కార్మికులు, రైతులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృత ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, హమాలీలు,అసంఘటిత రంగ కార్మికు లు,మహిళలు,యువత ఎదు ర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని పార్టీ శ్రేణులకు ఆయన సూచించారు. ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ పార్టీని సిద్ధాంతపరంగా, సంస్థాగతంగా మరింత శక్తివంతం చేయా లని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలోసిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేం దర్,పార్టీ మండల కమిటీ సభ్యులు,కదారి ఐలయ్య, శాగ యాదగిరి, ఇంజ వెంకట స్వామి, పొదల లవ కుమార్, పోషబో యిన అంజయ్య, ముక్కెర నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల గొంతుక మందకృష్ణ మాదిగ

### డాక్టర్ సుగుణాకర్‌రాజు



ప్రజాపక్షం/జనగామ : మూడు దశాబ్దాల సుదీర్ఘ ఉద్యమాన్ని ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిపి, రా జ్యంపై రాజీలేని పోరాటాన్ని నడిపి, విజయం తెలియని జాతులకు ఘన విజయాన్ని అందించిన ఉద్యమ నేత, అణగారిన వర్గాల గొంతుక మంద కృష్ణ మాదిగ అని డాక్టర్ సుగుణాకర్‌రాజు అన్నారు. ఎంఆర్‌పిఎస్ 32వ ఆ విర్భావ దినోత్సవం సందర్భంగా జనగామలోని ఆర్‌టిసి చౌరస్తా, పోలీస్ కంట్రోల్ రూం పక్కన ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుగుణాకర్‌రాజు, డాక్టర్ రాజమౌళి మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కులు, రిజర్వేషన్ల కోసం మంద కృష్ణ అలుపెరగని పోరాటం చేశాడన్నారు. గత 32 ఏళ్లుగా అనేక పోరాటాలు చేసి విజయతీరాన నిలిపిన వ్యక్తి కృష్ణ మాదిగ అన్నారు. రిజ ర్వేషన్ల కోసమే కాకుండా చిన్న పిల్లల గుండె ఆపరేషన్లు, వికలాంగులకు పింఛన్లు వంటి అనేక అంశాల మీద పోరాటం చేశారన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా ఆయన చేసిన పోరాటాలను స్మరించుకోక తప్పదన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గద్దల కిషోర్, సుధాకర్, రవి, మచ్చ కుమార్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రముఖులను కలిసిన డాక్టర్ లక్ష్మి నారాయణ



ప్రజాపక్షం/జనగామ : శ్రీ లక్ష్మి నర్సింహ్మాస్వామి యాదగిరిగుట్ట దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యులుగా నియమించబడిన టిపిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మి నారాయణ, డిసిసి అధ్యక్షురాలు ధన్వంతి మంగళవారం పలువురు కాంగ్రెస్ ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీతక్క, భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తనను శ్రీ లక్ష్మి నర్సింహ్మాస్వామి యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమించినందుకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, ప్రజా సేవతో పాటు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ మాజీ చైర్మన్ వేముళ్ల సత్యనారాయణరెడ్డి, వై సుధాకర్, వైస్ చైర్మన్ రాములు, చింతకింది మల్లేశం, జాయ మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి సొంత భవనం

ప్రజాపక్షం/రేగోడ్: దశాబ్దాల కాలం నుండి అద్దె రూమ్ లో కొనసాగుతున్న గ్రంథాలయానికి సొంత భవనం సిద్ధమైంది. మండల కేంద్రం రేగోడ్‌లో గ్రంథాలయం అద్దె భవనంలో కొనసాగుతోంది. దశాబ్దాల కాలంగా సొంత భవనానికి నోచుకోలేదు. ఎట్టకేలకు గ్రంథాలయం భవన నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో రూ. 50 లక్షలతో మోడల్ భవనం నిర్మాణం చేపట్టారు. భవనం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నట్లు ఆ శాఖ ఏఈ యాదగిరి తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



ప్రజాపక్షం/జఫర్‌గడ్: మండలంలోని తిమ్మంపేట గ్రామ సర్పంచ్ చాడ కవిత రాజేందర్ రెడ్డి మామ రాజగోపాల్ రెడ్డి మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే లక్ష్మి నాయక్ తండా పరిధిలోని లింబా తండాకు చెందిన మాజీ సర్పంచ్ దీప్ల నాయక్ మృతిచెందగా, ఉప్పుగల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు తండ్రి మల్లయ్య మృతిచెందగా, అదే గ్రామానికి చెందిన మామిండ్ల రాజు మృతిచెందగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల ఐలయ్య, పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, సర్పంచ్‌లు, మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని రిటైర్ట్ ఉపాధ్యాయుడు ఆత్మహత్య

### 23 పేజీల సుసైడ్ నోట్ లభ్యం

ప్రజాపక్షం/జనగామ : ప్రభుత్వ రిటైర్ట్ ఉపాధ్యాయులు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జనగామ పట్టణంలో జరిగింది. ఆయన ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడంతో పాటు 23 పేజీ సుసైడ్ నోట్ రాశారు. అందులో తన వద్ద అప్పు తీసుకొని ఇవ్వని వారి పేర్లతో పాటు ప్రభుత్వం నుండి రావల్సిన రిటైర్మెంట్ బెన్ఫిట్ అంశాలు కూడా ఉన్నాయి. కాగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాల్ని పరిశీలిస్తే జనగామ పట్టణంలోని ప్యూర్థమ కాలనీకి చెందిన పగిడిపల్లి మల్లయ్య ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసి గత రెండేళ్ల క్రితం పదవి విరమణ పొందారు. ఆయన కొంత మందికి అప్పులు ఇచ్చినట్లు సుసైడ్ నోట్ ఆధారంగా తెలుస్తుంది. కుటుంబీకులతో పాటు తోటి ఉపాధ్యాయులు, బంధు మిత్రులకు సైతం అప్పులు ఇవ్వగా ఎవరు ఇవ్వడం లేదు. దీనితో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది. మంగళవారం తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోగా పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. సుసైడ్ నోట్ స్వాధీనం చేసుకొని విచారిస్తున్నారు?

## మద్యం మత్తులో వృద్ధురాలిపై కౌన్సిలర్ అత్యాచార యత్నం

ప్రజాపక్షం / జనగామ : జనగామ జిల్లా స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగర్ గ్రామం 9వ వార్డు కౌన్సిలర్ సంతప్‌రాజ్ మద్యం మత్తులో వృద్ధురాలిపై అత్యాచార యత్నం చేశాడు. పోలీసులు స్థానికుల వివరాల ప్రకారం సంపత్‌రాజు సోమవారం రాత్రి ఓ కార్‌లో వచ్చి ఓ వృద్ధురాలు ఇంటి ముందు కారు నిలిపి దుస్తులు లేకుండా ఇంట్లోకి ప్రవేశించాడు. వృద్ధురాలు నిద్రపోతుండగా ఆమెపై పడి అత్యాచారానికి యత్నించగా ప్రతిఘటించింది. దీనితో సంపత్‌రాజు పక్కనే ఉన్న బాత్‌రూంలో దాక్కొని గడియ పెట్టుకున్నారు. స్థానికులు 100 డయల్ చేయడంతో పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకొని సంపత్‌రాజ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అయితే ఆ ఇంట్లో వృద్ధురాలితో పాటు మనవడు, మనవరాలు ఉండేవారు. వారు హాస్టల్‌కు వెళ్లినట్లు బాధితురాలు తెలిపింది. సంతప్‌రాజ్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# రూ.4.50 కోట్ల బస్టాండ్..ప్రయాణికులకు మాత్రం కష్టాలే!

### పూర్తికాని ములుగు బస్టాండ్ పనులు.. అధికారుల పర్యవేక్షణ కరువు

**ప్రజాపక్షం/ములుగుః** ములుగు జిల్లా కేంద్రంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన బస్టాండ్ నిర్మాణం ప్రయాణికులకు ఆశ్రయంగా మారాల్సి ఉండగా, ఇంకా అసంపూర్తిగా ఉండడంతో నిత్యం ఇబ్బందులకు కారణమవుతోంది. రూ.4.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ బస్టాండ్ పనులు ప్రారంభమై చాలా కాలం గడిచినా ఇంకా పూర్తి కాకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. స్థానిక మంత్రి సీతక్క ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసి ప్రారంభించిన ఈ నిర్మాణం వేగంగా పూర్తవుతుందని అధికారులు ప్రకటించినప్పటికీ, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల నుండి రోజు వందలాది మంది ఈ బస్టాండ్‌కు వస్తుంటారు. అయితే నిర్మాణ పనులు కొనసాగుతుండడంతో తాగునీరు, విశ్రాంతి



గది, కూర్చునే సదుపాయం, వర్షం నుండి రక్షణ వంటి కనీస వసతులు కూడా పూర్తి స్థాయి అందుబాటులో లేక ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే పనులు జాప్యం అవుతున్నాయని, సంబంధిత అధికారులు పర్యవేక్షణలో విఫలమయ్యారని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. పనుల పురోగతిపై అధికారులు కఠినంగా వ్యవహరించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రజాధనం ఖర్చు చేస్తున్న అభివృద్ధి పనులు సమయానికి పూర్తి కావాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

**దసరా నాటికి పూర్తి చేస్తాంః ఆర్‌టిసి జిఎం**

ఈ అంశంపై వరంగల్ ఆర్‌టిసి డిపో జనరల్ మేనేజర్ రవిచంద్రను వివరణ కోరగా, ప్రారంభంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన పనులు ఆలస్యమైన మాట వాస్తవమేనని చెప్పారు. ప్రస్తుతం పనులు వేగంగా కొనసాగుతున్నాయని, దసరా నాటికి బస్టాండ్ నిర్మాణాన్ని పూర్తి చేసే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. పనులు పూర్తయ్యే వరకు ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా తాత్కాలిక ఏర్పాట్లు చేస్తున్నామని, కొత్త బస్టాండ్ అందుబాటులోకి వచ్చిన తర్వాత అన్ని ఆధునిక సౌకర్యాలతో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందుతాయని ఆయన వెల్లడించారు. ఇప్పటికైనా నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి, ప్రజలకు హామీ ఇచ్చిన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

## గుడ్ టచ్–బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/ మహబూబాబాద్ః** జిల్లా ఎస్పీ డాక్టర్ పి. శబరీష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలలో షీ టీం, భరోసా సెంటర్ మరియు ఏహెచ్‌టీయూ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి షీ టీం ఎస్ఐ సునంద ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గుడ్ టచ్–బ్యాడ్ టచ్ మధ్య తేడాను పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినా, అసౌకర్యంగా అనిపించినా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలకు తెలియజేయాలని సూచించారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ షీ టీం హెల్ప్‌లైన్ 8712656935, అత్యవసర సేవల నంబర్లు 100/112, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, మహిళల హెల్ప్‌లైన్ 181/1091 సేవల గురించి విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంజీ నాయక్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించడంలో సహకరించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది రమేష్, పార్వతి, ప్రియాంక, ఏహెచ్‌టీయూ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ నాయక్, అరుణ, సుప్రజ, భరోసా సిబ్బంది రేణుక, రేణుక పాల్గొన్నారు.

## ఎక్కడా పాదముద్రలు లేవు

**ప్రజాపక్షం/గూడూరుః** మమబూబాబాద్ జిల్లాలో పులి సంచారం జరుగుతోందంటూ పలు గ్రామాల పరిసరాల్లో పులి పాదముద్రలు కనిపించాయంటూ సామాజిక మాధ్యమాలు వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం జరగడంతో అటవీ ప్రాంత ప్రజల్లో ఆందోళన నెలకొంది.ఈ నేపథ్యంలో గూడూరు రేంజ్ అటవీ శాఖ అధికారులు అప్రమత్తమై విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. గూడూరు రేంజ్ పరిదిలో అన్ని బీట్‌లలో అటవీశాఖ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా విడిపోయి అటవీ ప్రాంతాలు గ్రామాల శివారు ప్రాంతాలు వాగులు చెరువుల పరిసరాలు జంతువులు తిరిగే మార్గాల్లో క్షుణ్ణంగా పరిశీలించారు. పులి పాదమ్రులు ఉన్నాయనే ప్రచారం నేపథ్యంలో ప్రతి సమాచారాన్ని పరిశీలిస్తూ అధికారులు గాలింపు నిర్వహించారు.

# బంజారుపల్లిలో కార్డెన్ అండ్ సెర్చ్

### 9 అనుమానిత వాహనాల స్వాధీనం



**ప్రజాపక్షం/ములుగుః** జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు చేపట్టిన ప్రత్యేక చర్యల్లో భాగంగా ములుగు మండలం బంజారుపల్లి గ్రామంలో సోమవారం పోలీసులు కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ములుగు డిఎస్‌పి రవీందర్ ఆధ్వర్యంలో ములుగు, వెంకటాపూర్ పోలీసుల సంయుక్త బృందం గ్రామంలోని ఇళ్లు, వీధులు, అనుమానాస్పద ప్రాంతాల్లో విస్రృతంగా తనిఖీలు చేపట్టింది. తనిఖీల్లో సరైన ధృవపత్రాలు లేని తొమ్మిది అనుమానిత వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో సంచరిస్తున్న అనుమానితన వ్యక్తులను ఫింగర్ ప్రింట్ పరికరంతో పరిశీలించి వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి రవీందర్ మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని గ్రామస్తులకు సూచించారు. ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గంజాయి సహా మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలు, రవాణాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాలకు బానిసలైన వారి సమాచారం అందిస్తే పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి విక్రయాలు, సరఫరాకు సంబంధించిన సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ తనిఖీల్లో ములుగు సిఐ సురేష్, వెంకటాపురం ఎస్ఐ రాజు, ములుగు ఎస్ఐ చంద్రశేఖర్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాల విక్రయాలు నిలిపివేయాలి

### బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ



**ప్రజాపక్షం/ములుగుః** ప్రైవేట్ విద్యాసంస్థల్లో పాఠ్య పుస్తకాల విక్రయాలను వెంటనే నిలిపివేసి, విద్యా హక్కు చట్టా న్ని ఖచ్చితంగా అమలు చేయాలని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ డి మాండ్ చేశారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని పలు ప్రయివేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలను నేరుగా విక్రయిస్తూ విద్యార్థులు తల్లిదండ్రులపై అదనపు భా రం మోపుతున్నాయని ఆరోపించారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రయివేట్ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాల విక్రయాలకు అనుమతి లేదని, అయినప్పటికి అనేక విద్యాసంస్థలు నిబంధనలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నాయని వి మర్శించారు.అడ్మిషన్ ఫీజుల పేరుతో కూడా తల్లిదండ్రుల నుండి అధిక మొత్తాలు వసూలు చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ అంశాలపై జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇప్పటి వరకు స్పందించపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ప్రయివేట్ విద్యాసంస్థల్లో నిబంధనలు ఉల్లంఘనను అరికట్టేందుకు జిల్లా అధికారు లు వెంటనే తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తు న్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చే శారు. లేనిపక్షంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో క లిసి జిల్లా ఉన్నతాధికారుల కార్యాలయాలను ముట్టడించి ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

## సమ సమాజ స్థాపనకు ప్రజలు చైతన్యవంతం కావాలి

### సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి

**ప్రజాపక్షం/ తొర్రూరు :** సమ సమాజ స్థాపనకు ప్రజలంతా చైతన్యవంతం కావాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో మూడు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బి.విజయసారధి, జిల్లా సహాయ కార్యదర్శి అజయ్‌సారధిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్‌రెడ్డి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టె బోయిన శ్రీనివాస్, సీపీఐ మాజీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ




సిద్ధాంతాలు, బోధనలు మార్క్సిజం లెనినిజంపై ఆధారపడి ఉంటాయన్నారు. పేదల పక్షపాతి సీపీఐ పార్టీ అని చెప్పారు. సమాజంలోని పేదలు, కార్మికులు, కర్షకులకు అండగా ఉండటం, వారి హక్కుల కోసం, సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న పా ర్టీ కమ్యూనిస్టు పార్టీ అని చెప్పారు. రాజకీయాల్లో అవినీతికి తావులేకుండా నోట్లతో ఓట్లు కొనే నాయకులకు తావు లేకుండా నైతిక విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/గూడూరుః** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో సోమవారం ఎమ్మార్పీస్(మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) 32 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా సంస్థ జెండాను మహబూబాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బోడ ఎల్లయ్య ఆవిష్కరించి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు ఎమ్మార్పీస్ స్థాపన లక్ష్యాలు మాదిగ సమాజ హక్కుల సాధన కోసం సంస్థ చేసిన ఉద్యమాలను ఆయన గుర్తు చేశారు. సమాజ అభ్యున్నతి రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ కోపం కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో గద్దల బాబు హెచ్ శ్రీనివాస్ చప్పట్ల రాము బోడ సూరయ్య జేరిపోతుల సాంబయ్య జనగాం మహేష్ నమిలి సాంబయ్య ఎల్లంకి వినయ్ గద్దల యాకయ్య చెరుకు రవీందర్ బోడ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పశు వైద్యశాలలో వైద్య సేవలు ప్రశ్నార్థకం

**ప్రజాపక్షం/గూడూరుః** గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పశు వైద్యశాలలో పశువులకు సకాలంలో వైద్య సేవలు అందడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత మూడు రోజులుగా పశు వైద్యశాలలో వైద్య సేవలు సరిగా అందడం లేదని అత్యవసర పరిస్థితుల్లో పశువులను తీసుకొచ్చినా నిరాశతో వెనుకదిరగాల్సిన పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తుల కథనం ప్రకారం విధులకు వచ్చే పశు వైద్యుడు ఉదయం సుమారు 10,30 గంటలకు ఆసుపత్రికి చురుకుని కేవలం గంటపాటు గంటపాటు మాత్రమే విధులు నిర్వహించి 11,30 గంటలకే వెళ్లిపోతున్నారని ఆరోపిస్తున్నారు.దీంతో చికిత్స కోసం దూర ప్రాంతాల నుంచి పశువులను తీసుకోచ్చే రైతులు పశుపాలకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈఅంశంపై ప్రజాపక్షం ప్రతినిధి మూడు రోజులుగా పరిశీలించగా గ్రామస్తులు చేస్తున్న ఆరోపిణలు వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది. ప్రభుత్వం పశుసంవర్థక రంగానికి పెద్దపీట వేస్తున్నట్లు ప్రకటిస్తున్నప్పటికి క్షేత్రస్థాయిలో మాత్రం పశు వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. గూడూరు ప్రభుత్వ పశు వైద్యశాలలో వైద్యుడి విధి నిర్వహణ సేవలపై సంబంధిత ఉన్నతాధికారులు విచారణ చేపట్టి పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు పశుపాలకులు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



**ప్రజాపక్షం/మహబూబాబాద్ః** విద్యార్థినిలు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని జిఈసీఓ వై గాయత్రి అన్నారు.మహబూబాబాద్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ )ను జిల్లా జి ఈ సి ఓ వై. గాయత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు నాణ్యమైన, పోషకాహారం అందేల్గా చర్యల్గు తీసుకోవాలని సూచించారు .6వ తరగతిలో నిర్వహిస్తున్న చెలిమి కార్యక్రమాన్ని పరిశీలించి, విద్యార్థుల చురుకుదనాన్ని అభినందించారు. అనంతరం సోహం అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోబోటిక్స్ ఇన్ అకాడమిక్స్ కార్యక్రమాన్ని పర్యవేక్షించి విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ఆర్ బి ఎస్ కె వైద్య బృందం నిర్వహించిన మెడికల్ క్యాంపును పరిశీలించి, విద్యార్థినుల ఆరోగ్య పరీక్షలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా జిఈసీఓ మాట్లాడుతూ, కస్తూర్బా విద్యాలయాల్లో విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన ఆహారం, ఆరోగ్య సేవలు, సురక్షిత వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి విద్యార్థిని సమగ్ర అభివృద్ధి చెందేలా ఉపాధ్యాయులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ భవాని, పీజీసీఆర్టీ లు, సీ ఆర్ టీ లు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

